క్లుప్తంగా

నేడు జి.సిగడాంలో ఎమ్మెల్యే కిరణ్ పర్యటన

జి.సిగడాం: మండల కేంద్రం జి.సిగడాంలో ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ శుక్రవారం పర్యటిస్తారని మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో పింఛన్ల పంపిణీ, 3 గంటలకు జగన్నాథవలస గ్రామ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తారని పేర్కొన్నారు. అధికారులు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు.

సంత సీతారాంపురంలో నేత్ర వైద్య శిబిరం



వైద్య సేవలు అందజేస్తున్న డాక్టర్లు

ఎచ్చెర్ల క్యాంపస్: సంత సీతారాంపురంలో గురువారం డాక్టర్ కేప్స్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కళ్ల సంరక్షణ, మధుమేహం వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. డాక్టర్ పీఎస్ఎల్ రాజు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు దుంప చిన్నా రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: మండలంలోని ఫరీదుపేటలో పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ మొదలవలస చిరంజీవి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, సీపాన వెంకటరావు, సత్తారు గోపి, కృష్ణ, వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

రణస్థలం: జె.ఆర్.పురం వార్డు మెంబర్ చిన్ని లక్ష్మణ అనారోగ్యంతో బాధపడుతుండటంతో ఎచ్చెర్ల ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ గురువారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, సర్పంచ్ బవిరి రమణ, నాయకులు లంకలపల్లి ప్రసాద్, పచ్చిగుళ్ల సాయిరాం, దన్నాన సీతారాం, టేకి బ్రహ్మజీ, వడ్డి రమణ, మడ్డి శ్రీను పాల్గొన్నారు.

ఫ్యాప్టో జిల్లా అధ్యక్షుడికి సన్మానం



మదన్‌మోహన్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జి.సిగడాం: ఫ్యాప్టో (ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్‌ను గురువారం కొత్తపెంట, నాగులవలస ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు సన్మానించారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిలర్లు బొడ్డేపల్లి రమణమూర్తి, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి జె.ఎస్.రాజు, కోనారి నారాయణప్పడు, అన్నెపు ధర్మారావు, బొల్లా శ్రీనివాసరావు, మక్క శ్రీరాములు, ఆర్.సత్యంనాయుడు, గేదెల రవి, బి.త్రినాథరావు, దనలక్ష్మి, పద్మ, ఎస్.పార్వతి, గొర్లె శేఖర్, కొండరావు, గిడిజాల చంద్రరావు, కేశవరావు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందనలు



సాయిభాస్కర్‌రాయుడును అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఈ నెల 3, 4 తేదీల్లో అనకాపల్లిలో జరిగిన అండర్–19 ఏపీ స్కూల్ ఫెడరేషన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఎచ్చెర్ల కేశవరెడ్డి పాఠశాల విద్యార్థి జరుగుళ్ల సాయిభాస్కర్ రాయుడు ప్రతిభ కనబరిచాడు. రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని గురువారం ప్రిన్సిపాల్ సంధ్యారాణి, పీడీ కుప్పిలి సింహాచలం, ఉపాధ్యాయులు అభినందించారు.

దేవరాపల్లిలో పారిశుద్ధ్య పనులు

రణస్థలం: మండలంలోని దేవరాపల్లి పంచాయతీలో గురువారం పారిశుద్ధ్య పనులు చేపట్టారు. కాలువల్లో చెత్తను తొలగించి ట్రాక్టర్ల ద్వారా చెత్త సేకరణ కేంద్రానికి తరలించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. సర్పంచ్ మీసాల శ్రీనివాసరావు పర్యవేక్షించారు.



లావేరు: చినమురపాకలో పింఛన్లు అందజేస్తున్న జెడ్పీటీసీ సీతన్నాయుడు



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో పింఛన్లు అందజేస్తున్న ఎంపీపీ చిరంజీవి



లావేరు: కొత్తకుంకాంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు

పింఛన్ల పెంపుతో ఆనందం

- హామీ నిలబెట్టుకున్న సీఎం జగన్
- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



రణస్థలం: పెంచిన పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం:

ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్ మొత్తాన్ని పెంచి అందజేస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం ఎంపీడీఓ కార్యాలయం వద్ద గురువారం రూ.2750 మేరకు పెరిగిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పాలనలో అర్హులందరికీ పార్టీలకతీతంగా పథకాలు మంజూరవుతున్నాయని చెప్పారు. టీడీపీ హయాంలో పింఛన్ కావాలంటే నెలల తరబడి జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, సీఎం జగన్ పాలనలో నేరుగా ఇంటి వద్దకే వలంటీరు వచ్చి పెన్షన్ సొమ్ము అందజేస్తున్నారని తెలిపారు. మండలంలోని 11470 పింఛన్లు పంపిణీ చేశామని, అందులో కొత్తగా 320 మంది లబ్ధిదారులు చేరారని వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల ప్రత్యేకాధికారి బి.దుర్గారావు, ఎంపీడీఓ వి.ధనుంజయరావు, తహసీల్దార్ సనపల కిరణ్ కుమార్, వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, మండల నాయకులు లంకలపల్లి ప్రసాద్, మహంతి పెదరామినాయుడు, రెడ్డి విశ్వేశ్వరరావు, గొర్లె అప్పలనర్సునాయుడు, మైలపల్లి కామరాజు, మహంతి చినరామినాయుడు, వైఎస్సార్‌సీపీ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గురాన మానస, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



లావేరు: లక్ష్మీపురంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పింఛన్‌దారులు

లావేరు: సీఎం జగన్‌మోహనరెడ్డి పింఛన్ మొత్తాన్ని రూ.2750కు పెంచడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ లావేరు మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులు గురువారం సచివాలయం వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలోనాయకులు డాక్టర్ కొల్లి ఈశ్వరరావురెడ్డి, కాగితాల కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మోజేష్ ప్రసాద్, వెల్ఫేర్ అసిస్టెంట్ బోర లక్ష్మణరెడ్డి, సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

లావేరు: మండలంలోని చినమురపాక, కొత్తకుంకాం సచివాలయాల వద్ద నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మీసాల సీతన్నాయుడు, సచివాలయాల కన్వీనర్ మీసాల వెంకటప్పడు, నాయకులు దొండపాటి వాసు, చింతాడ భాస్కరరావు, లంకలపల్లి రమణ, మజ్జి వెంకటప్పడు, పంచాయతీ కార్యదర్శి కె.సీలయ్య, ఎంపీటీసీ డి.శివ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేట గ్రామ సచివాలయం వద్ద గురువారం లబ్ధిదారులకు పెంచిన పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి, సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, సచివాలయ కన్వీనర్ పైడి వాసుదేవరావు, నాయకులు సత్తారు గోపి, మొదలవలస కృష్ణారావు, సీపాన వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలకు పెరటికోళ్ల పంపిణీ



పెరటి కోళ్లను అందజేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్ : మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం డ్వాక్రా సంఘాల సభ్యులకు పెరటి కోళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ విద్యాసాగర్, వైఎస్సార్‌సీపీ జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు అంబటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలానికి 73 యూనిట్ల పెరటికోళ్లు, పౌష్టికాహారం కిట్లు మంజూరైనట్లు తెలిపారు. వీటిని సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకళ్ల తాతబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణ, ఎంపీడీఓ రఘు, ఏపీఎం సుజాత, ఏసీ కొండల రావు, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు కృష్ణవేణి, పార్టీ నాయకులు గంగు నరేంద్రకుమార్, బొబ్బాది చంద్రమౌళి, ఓటుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి చేదోడు కమిటీ సభ్యునిగా శ్రీరామమూర్తి

జి.సిగడాం: మండలంలోని ధవలపేటకు చెందిన సీనియర్ న్యాయవాది, సచివాలయం కన్వీనర్ పేడాడ శ్రీరామమూర్తిని మండల స్థాయి చిన్నారి చేదోడు కమిటీ సభ్యునిగా నియమించినట్లు ఎస్‌ఐ సామాంతుల రామారావు గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా శ్రీరామమూర్తి మాట్లాడుతూ చిన్నారుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, రక్షణ, విద్య కోసం ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. విద్యార్థులను వేధింపులకు గురిచేస్తే తక్షణమే చర్యలు తీసుకుని వారికి అండగా ఉంటామని చెప్పారు.

ఆదిత్యుని సన్నిధిలో జైళ్ల విభాగ డీఐజీ రవికిరణ్



రవికిరణ్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఆలయ సూపరింటెండెంట్

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రాష్ట్ర జైళ్ల విభాగ డీఐజీ ఎం.ఆర్.రవికిరణ్ గురువారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వరరావు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. కార్యక్రమంలో జిల్లా సబ్‌జైల్ అధికారి కె.మోహనరావు, జైలర్ ఉదయ్‌భాస్కర్, డిప్యూటీ జైలర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తితో మెలగాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడాస్ఫూర్తితో రాణించాలని శ్రీకాకుళం ఎంపీ కె.రామ్మోహన్‌నాయుడు పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన రాష్ట్ర స్కూల్‌గేమ్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రాణించి పతకాలు సాధించిన బాలబాలికలను గురువారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. క్రీడాకారులు విద్యార్థి దశ నుంచే భవిష్యత్తుకు ప్రణాళికలు నిర్దేశించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ ఉపాధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీజీ కృష్ణంరాజు, జిల్లా పీఈటీ సంఘ అధ్యక్షుడు ఎం.వి.రమణ, అండర్–19 ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఎన్.రామన్న, బాల్ బ్యాడ్మింటన్ కోచ్ ఎం.మధుసూదనరావు, పీడీ చరణ్, సర్పంచ్ రుప్ప లక్ష్మీరమణమూర్తి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్‌తో బహుళ ప్రయోజనాలు



విద్యార్థులకు సూచనలిస్తున్న ఎంపీడీఓ విశ్వేశ్వరరావు

లావేరు: డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌తో బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని లావేరు ఇన్‌చార్జి ఎంపీడీఓ వి.విశ్వేశ్వరరావు అన్నారు. మండలంలోని పంచాయతీరాజ్ విభాగానికి ఇంటర్న్‌షిప్ కోసం కేటాయించిన విద్యార్థులు గురువారం ఎంపీడీఓను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలల పాటు విద్యార్థులు ఏ శాఖకు ఇంటర్న్‌షిప్‌కు కేటాయించారో అందులో అంశాలపై పూర్తిగా అవగాహన పొందాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లతో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: బుడగుట్లపాలెం ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు బల్లాడ జనార్దనరెడ్డి మాట్లాడుతూ బైజూస్ కంటెంట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.కూర్మారావు, మాజీ సర్పంచ్ అంబటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిలీ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

శ్రీకాకుళం పాతబస్టాండ్: బ్రెయిలీ–2023 క్యాలెండర్‌ను కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ గురువారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో దివ్యాంగుల శాఖ ఏడీ ఎం.కిరణ్‌కుమార్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ విద్యాసాగర్, అంధ ఉద్యోగుల సంఘం సభ్యుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

సరుబుజ్జిలి: పురుషోత్తపురం గ్రామంలో పైడి ఆటోమోటివ్ అధినేత పైడి రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు శుక్రవారం నుంచి నిర్వహించనున్నారు. ఈ మేరకు నిర్వాహకులు పి.రామ్మోహన్‌రావు, సాయిమణికంఠ, శ్రీను, శివాజీ, అప్పలనాయుడు, లక్ష్మణరావు గురువారం తెలిపారు. 24 ఏళ్లలోపు ఉన్నవారు మాత్రమే పోటీల్లో పాల్గొనాలన్నారు.

● ఆస్పత్రికి వెళ్లి.. పింఛన్ అందించి!

వలంటీర్లు అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఆస్పత్రుల్లో వైద్య సేవలు పొందుతున్న లబ్ధిదారుల వద్దకు వెళ్లి పింఛన్ సొమ్మును అందజేసి ఆదర్శంగా నిలుస్తున్నారు.

– లావేరు/గార



లావేరు: విజయవాడ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుమడాంకు చెందిన నారాయణరావుకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ వెంకటేష్



గార: రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ముద్దాడ లక్ష్మికి పింఛన్ అందజేస్తున్న వలంటీర్ జి.అశ్విని

ప్రజల చెంతకే సంక్షేమ పథకాలు



ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు జ్ఞాపిక అందిస్తున్న గోసాం గ్రామస్తులు

- గడపగడపకూ మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా ప్రజల చెంతకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం కృష్ణాపురం గ్రామ సచివాలయం పరిధిలోని గోసాం గ్రామంలో గురువారం గడపగడపకు – మన ప్రభుత్వం నిర్వహించారు. 203 గృహాలకు వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడారు. సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. లో–వోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని, పక్కా భవనాలకు ఇళ్ల బిల్లులు మంజూరు చేయాలని, కాలువలు నిర్మించాలని పలువురు విన్నవించగా, పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పథకాల కొనసాగింపునకు వైఎస్సార్ సీపీని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, మండల బూత్ కన్వీనర్ చిల్లా వెంకటరెడ్డి, మండల నాయకులు పెదరామినాయుడు, కృష్ణాపురం సర్పంచ్ కంబపు రామిరెడ్డి, ఎంపీటీసీ మహంతి చినరామినాయుడు, మహంతిపాలెం సర్పంచ్ గొర్లె అప్పలనర్సునాయుడు, గ్రామ నాయకులు గిన్నె అసిరినాయుడు, కాలపురెడ్డి ధనుంజయరెడ్డి, సన్యాన సత్యం, అప్పలనాయుడు, మహంతి జనార్దన్, లక్ష్మణ, లింగాల రమణ, కిల్లారి రాంబాబు, నాగరాజు, అసిరినాయుడు, నడుపూరి రమణ, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన



పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు

శ్రీకాకుళం రూరల్: రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు అన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకంలో భాగంగా చాపురం పంచాయతీ పరిధిలో పలువురికి పాస్ పుస్తకాలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నా ప్రతిపక్ష పార్టీలు అనవసర ఆరోపణలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అల్లు లక్ష్మీనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా శాప్‌లీగ్ పోటీలు



వెయిట్‌లిఫ్టింగ్‌లో ఓ క్రీడాకారిణి ప్రతిభ

శ్రీకాకుళం న్యూకాలనీ: శాప్‌లీగ్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్ ఎంపిక పోటీలు గురువారం ఉత్సాహభరితంగా సాగాయి. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ ఎంపికలను నిర్వహించగా 29 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చాటారు. శాప్‌లీగ్ వెయిట్‌లిఫ్టింగ్ అండర్–17 ఎంపిక పోటీలను శ్రీకాకుళం రూరల్ పరిధిలోని పెద్దపాడులోని రెయ్యమ్మతల్లి వ్యాయామ శాల వేదికగా నిర్వహించగా 8 మంది హాజరయ్యారు. ఈ రెండు క్రీడాంశాల్లో రాణించిన క్రీడాకారులను డీఎస్‌ఏ అధికారులు, కోచ్‌లు రాష్ట్రపోటీలకు ఎంపిక చేశారు.

'నాడు-నేడు'తో విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు

మహారాణిపేట: నాడు–నేడు పథకం ద్వారా పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, రెసిడెన్షియల్ కళాశాలలకు నూతన భవనాలతో పాటు అనేక మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. ఈ పథకం వల్ల విద్యారంగంలో ప్రమాణాలు పెరిగాయన్నారు. విశాఖ జిల్లాలోని ప్రభుత్వ అతిథి గృహంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ఎస్సీ కార్పొరేషన్, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో విద్య, మధ్యాహ్న భోజనం, వసతి తదితర అంశాలపై అధికారులతో చర్చించి.. పకడ్బందీగా అమలుకు స్పష్టమైన ఆదేశాలిచ్చామన్నారు. విద్యార్థులు ఆయా సదుపాయాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

అంతకు ముందు శ్రీకాకుళం జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ రమణమూర్తి, శ్రీకాకుళం సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గెడ్డమ్మ, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామారావు, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, జిల్లా కో–ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆమదాలవలస రూరల్: మండలంలోని తొగరాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వివిధ ఖాళీల్లో గల సబ్జెక్టులకు గెస్ట్ పద్ధతిలో లెక్చరర్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డి.రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితశాస్త్రం, రాజనీతిశాస్త్రం, వాణిజ్య శాస్త్రం సబ్జెక్టులకు అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులు అందజేయవచ్చన్నారు. పీజీలో 55 శాతం ఉత్తీర్ణత కలిగి నెట్, ఏపీసెట్, పీహెచ్‌డీ అర్హతలు కలిగిన వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తులను కళాశాల కార్యాలయానికి ఈ నెల 7వ తేదీలోగా రెండు జతల జిరాక్స్‌లు సమర్పించాలని తెలిపారు.

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీన ఉదయం 9 గంటలకు కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9490544914 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

షిర్డీసాయికి విశేష పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని బొందిలీపురంలో దర్బార్ షిర్డీసాయి బాబా మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సంతోష్ బ్రహ్మ, సురేష్ బ్రహ్మల ఆధ్వర్యంలో స్వామి వారి మూడు హారతులు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



పూజలందుకుంటున్న సాయినాథుడు